క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో ఎఫ్‌ఎస్‌సీఎస్ డైరెక్టర్ దుబ్బాక రాములుతోపాటు మరి కొంతమంది ఎన్నికల ఇన్‌చార్జ్ కేతేపల్లి మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దండు యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుపల్లి సత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సామల యాదయ్య, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, సింగిల్‌విండో డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



ఓటు వేస్తున్న విద్యార్థులు

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని బి వెల్లంల హైస్కూల్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కూకుట్ల నరసింహ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు యాదగిరి ఓటు ఎలా వేయాలో నమూనా ఈవీఎం మిషన్లతో విద్యార్థులకు అవగాహన కల్పించారు

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

కనగల్ : నూతనంగా ఓటు పొందిన యువతీయువకులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని యడవల్లి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జి యడవల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూత్ గౌరవ అధ్యక్షుడు దోటి సైదులు, యువజన సంఘం అధ్యక్షుడు ముచ్చపోతుల నరేష్, ప్రధాన కార్యదర్శి కొరివి ధనరాజ్, బొమ్మకంటి లింగస్వామి పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయాలి

నల్లగొండ టౌన్ : నిస్వార్థంతో ప్రజాసేవ చేసే వారిని గుర్తించి ఓటు వేయాలని స్వతంత్ర అభ్యర్థి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ ఓటర్లను కోరారు. మంగళవారం ఆయన భాస్కర్‌టాకీస్ సమీపంలో ప్రచారం నిర్వంచి తన కంప్యూటర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మద్యం కోసం బారులు



మునుగోడులో మద్యం దుకాణం వద్ద బారులుదీరిన ప్రజలు

మునుగోడు: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రెండు రోజుల ముందే మద్యం దుకాణాలు మూసివేస్తుండడంతో మద్యం కోసం వైన్స్ షాపుల ఎదుట ప్రజలు మంగళవారం బారులుదీరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మద్యం దుకాణాలు కిక్కిరిసిపోయాయి. దీంతో వైన్స్ షాపుల యజమానులు క్యూ పద్ధతిన వచ్చిన వారికి మాత్రమే మద్యం విక్రయించారు.

నిర్భయంగా ఓటు వేయాలి

మునుగోడు: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని ఊకొండి, పులిపలుపుల, కొరటికల్ గ్రామాల్లో పోలీసు సిబ్బందితో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఏ ఒక్కరు నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం పంపకాలు జరిపితే తమకు సమాచారం అందించాలని కోరారు.

ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి

నల్లగొండ టౌన్ : ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని నల్లగొండ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఎన్జీ కళాశాల ఆవరణలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి తన సుత్తికొడవలి గుర్తుపై ఓటు వేసి గెలించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ నల్లగొండ పట్టణంలో సీపీఎం నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సయ్యద్ హాషం, ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, నలపరాజు సైదులు, మన్నె భిక్షం, గంజి నాగరాజు, కోట్ల అశోక్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సంజీవరెడ్డి, కార్తీక్, పల్ల నగేష్, సుందరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

5న సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్ : డిసెంబర్ 5న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సందీప్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు

- బెదిరించే ఎమ్మెల్యే కావాలా.. సేవ చేసే వారు కావాలా?
- నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ పట్టణంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రజలు

నల్లగొండ: తాను చేసిన అభివృద్ధే తప్ప నల్లగొండ పట్టణంలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని 32, 33 వార్డుల్లో కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన సేవా కార్యక్రమాలు చూసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ ఐదేళ్లు ఎంపీగా భువనగిరికి వెళ్లినప్పటికీ నల్లగొండ నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తన దృష్టికి వస్తే ఆదుకున్నానని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నల్లగొండను రాష్ట్రంలోనే మోడల్‌గా అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయాలి

ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలనుద్దేశించి, నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తొక్కుతా.. చంపుతా అంటూ బెదిరించే ఎమ్మెల్యే కావాలా.. సేవ చేసే వారు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. పదేళ్లుగా ప్రజలు ఏవిధంగా ఇబ్బంది పడ్డారో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతో మంది త్యాగాల వల్ల తెలంగాణ వస్తే కేసీఆర్ కుటుంబం, ఆ పార్టీ నేతలు బాగుపడ్డారు తప్ప ఎవరికీ మేలు జరగలేదన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కోమటిరెడ్డి, పక్కన మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఈ ఎన్నికల్లో అవినీతితో వచ్చిన డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, గ్రహపాటున బీఆర్‌ఎస్ గెలిస్తే ఆగమవుతామన్నారు. ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకుని.. ఓటు మాత్రం చేయి గుర్తుకు వేయాలని కోరారు. మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే ఉద్యోగులు, పెన్షనర్లకు మూడు నెలలకు ఒకసారి కూడా వేతనాలు ఇవ్వదన్నారు. నల్లగొండ ప్రజల ఆశీస్సులతో నాలుగుసార్లు గెలిచానని.. మీరు గెలిపించినందుకు నావంతుగా చేతనైన సాయం చేస్తున్నానని చెప్పారు. నల్లగొండలో కబ్జాలు, భూ దందాలకు డిసెంబరు 3తో విముక్తి అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నల్లగొండను సిరిసిల్ల, సిద్దిపేటను మించి అభివృద్ధి చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 80 సీట్లు సాధిస్తుందని.. డిసెంబర్ 9న కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నల్లగొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మర్రిగూడ : మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని వెంకటయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం నుంచి సస్పెన్షన్

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పలువురు సీపీఎం నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమిడి చంద్రారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కూరాకుల అంజయ్య, భీమిడి శ్రవణ్‌రెడ్డి, రెడపాక నర్సింహలను సస్పెండ్ చేశామన్నారు.

సేవకుడిగా పనిచేస్తా



తిప్పర్తిలో మాట్లాడుతున్న పిల్లి రామరాజు

రామగిరి(నల్లగొండ): ప్రజలందరూ దీవించి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే సేవకుడిగా పనిచేస్తానని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. శ్రీనివాస్, జక్కల శంకర్, మేడబోయిన లింగస్వామి, ఆవుల జానయ్య, దేవతల నందు, లింగయ్య, వెంకన్న, గురులింగం, శంకర్, నాగరాజు, సాయిలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను చిత్తుగా ఓడించాలి

మాడుగులపల్లి : ఆచరణకు సాధ్యంకాని హామీలతో ప్రజలను మోసగించేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను ఓటుతో చిత్తుగా ఓడించాలని నల్లగొండ ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు అన్నారు. మండల కేంద్రంతోపాటు ఇందుగుల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.

మందుల సామేల్‌కు నిరుద్యోగ యువత మద్దతు

శాలిగౌరారం: అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు నిరుద్యోగ యువకులు, సామాజిక కార్యకర్తలు మంగళవారం ప్రకటించారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన మందుల సామేల్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో సీఎం కేసీఆర్.. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని అనిల్, యంపల్ల పురుషోత్తం రెడ్డి, మర్రి ఉపేందర్, కప్పల మహేశ్, బత్తిని మల్లేష్, బోనగిరి రాకేశ్, గద్దగూటి బాలకృష్ణ, అనిల్, మహేశ్, రామకృష్ణ, బన్ని, యశ్వంత్, మల్లయ్య, తిరుమలేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సామేల్‌కు మద్దతు ప్రకటిస్తున్న నిరుద్యోగులు, సామాజిక కార్యకర్తలు

అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటువేయాలి

- మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చండూరులో మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారానికి చివరి రోజైన మంగళవారం చండూరులో రోడ్ షో లో ఆయన మాట్లాడారు. 2018 సంవత్సరానికి ముందు నియోజకవర్గం ఎట్లుండే.. ఇప్పుడు ఎట్లుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. ప్రజలు ఇచ్చే తీర్పుపైనే ఈ ప్రాంత అభివృద్ధి ఆధారపడిందని ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. ఉప ఎన్నిక తర్వాత మునుగోడు నియోజకవర్గంలో రూ.570 కోట్లు, మున్సిపాలిటీకి రూ.40 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశానన్నారు. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు చండూరును రెవెన్యూ డివిజన్ చేశామన్నారు. మళ్ళీ గెలిపిస్తే చండూరులో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. చండూరును కేటీఆర్ దత్తత తీసుకున్నందున బీఆర్‌ఎస్ గెలిస్తే అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. చేనేత కార్మికులకు చేనేత మిత్ర పథకం కింద సహాయాన్ని ఐదువేల రూపాయలకు పెంచుతామని అన్నారు. పనిచేసే వారికే పట్టం కట్టాలని, మునుగోడు ఆత్మగౌరవాన్ని అమ్ముకున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కల్యాణి రవికుమార్, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్, అన్నెపర్తి శేఖర్, కొండెడ్డి యాదయ్య, బొమ్మరబోయిన వెంకన్న, బూతరాజు దశరథ, బోయపల్లి రాజు, పెండం ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి



నకిరేకల్: రోడ్ షోలో మాట్లాడుతున్న చిరుమర్తి



చిట్యాలలో ప్రచారం చేస్తున్న చిరుమర్తి

- నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

చిట్యాల: పేద ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలంతా మద్దతుగా నిలవాలని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోరారు. చిట్యాలలో మంగళవారం నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి

కట్టంగూర్ : బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల జీపీ పరిధి రసూల్‌గూడెం, కట్టంగూర్ జీపీ పరిధి అంబేద్కర్‌నగర్‌లో నిర్వహించిన ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో చిరుమర్తి రోడ్ షో

నకిరేకల్ : బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మంగళవారం నకిరేకల్‌లో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, డాక్టర్ చెరుకు సుధాకర్, చింతల సోమన్న, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయండి

కేతేపల్లి : బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ప్రజలను కోరారు. చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా మంగళవారం కేతేపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయరాణి, బంటు మహేందర్, టి.వెంకన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సమగ్రాభివృద్ధి



చిట్యాల : ఓటు అభ్యర్థిస్తున్న వేముల వీరేశం

చిట్యాల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమగ్రాభివృద్ధి జరుగుతుందని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాలలో మంగళవారం తొమ్మిది, పదో వార్డులో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, దైద రవీందర్, పోకల దేవదాసు, శేపూరి యాదయ్య, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహ, జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీలు ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, బోడ స్వామి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, దేశపాక రాజేష్, జిట్ట భిక్షం పాల్గొన్నారు.

నిరాధారమైన ఆరోపణలు తగదు

నకిరేకల్ : బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, బీఆర్‌ఎస్ నేతలు తనపై నిరాధారమైన ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయడం తగదని నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయిటిపాముల లిఫ్ట్ 2018 ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ మంజూరు చేశాడని, ఆనాడు పత్రికల్లో వచ్చిన జీఓ ప్రతులను వీరేశం చూపించారు. తాను ఆధారాలు చూపించినందున ఎన్నికల నుంచి తప్పుకోవాలని చిరుమర్తి లింగయ్యకు సూచించారు. మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, దైద రవీందర్, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి



- అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు మరో అవకాశం ఇవ్వండి
- మూడేళ్లలోనే రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించాను
- కేసీఆర్ దత్తత ఇంకా మిగిలే ఉంది
- నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ : 'కరోనాతో రెండేళ్లు ఇబ్బందులు పడ్డాం. మూడేళ్లలో నల్లగొండ పట్టణంలో రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించాం. ఆ పనులు కొనసాగుతున్నాయి. అభివృద్ధి పనులు పూర్తి చేసి నల్లగొండ పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి తనకు మరోసారి మరో అవకాశం ఇచ్చి గెలిపించాలి'అని నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. 'సాక్షి'తో ఆయన మాట్లాడారు.

ఐటీ హబ్ ఏర్పాటు చేశాం

నల్లగొండను కేసీఆర్ గత ఎన్నికల్లో దత్తత తీసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం నల్లగొండకు రూ.1400 కోట్లు మంజూరు చేశారు. నల్లగొండ పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ వెడల్పు చేయించడంతోపాటు జంక్షన్లు ఏర్పాటు చేసి మహానేతల విగ్రహాలు ఏర్పాటు చేశాం. అంతేగాక ఐటీ హబ్‌ను ఏర్పాటు చేశాం. బయట ప్రాంతాలకు వెళ్లి ఐటీ ఉద్యోగాలు చేసేవారు ఇకనుంచి నల్లగొండలోనే ఉద్యోగం చేసుకునే అవకాశం ఐటీ హబ్ ద్వారా కలుగుతుంది. వేల మంది నల్లగొండలోనే ఐటీ ఉద్యోగాలు చేస్తారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

నాగార్జున డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నల్లగొండలో 20 ఏళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్థి నల్లగొండను పట్టించుకోలేదు. కరోనాలో కూడా పట్టించుకోలేదు. ఇప్పుడు ఎన్నికల ముందు డబ్బుల సంచులతో వచ్చి గెలవాలని చూస్తున్నాడు. ఈ విషయంలో ప్రజలు ఆలోచించి ఓటేయాలి. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దు. కేసీఆర్ దత్తత ఇంకా అయిపోలేదు. ఈసారి గెలిపిస్తే హైదరాబాద్‌కు దీటుగా నల్లగొండ అభివృద్ధి అవుతుంది.

నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి



మర్రిగూడ : శివన్నగూడలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి



నాంపల్లి : చిట్టంపహాడ్ గ్రామంలో మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

- మునుగోడు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి

మర్రిగూడ : శివన్నగూడ రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయిన భూ నిర్వాసితులకు, ముంపు గ్రామాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని మునుగోడు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ శివన్నగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించి న్యాయం చేసేవరకు పోరాడుతానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే కేంద్రం నిధులతో మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల యాదగిరిరెడ్డి, కుక్కల వెంకటేష్, ఐతరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

నాంపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో బీజేపీకి ఒక్కసారి అవకాశం కల్పించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి కోరారు. నాంపల్లి మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు మీ గ్రామాలకు ఎన్నిమార్లు వచ్చారో తెలుసుకోవాలని అన్నారు. వారికి పదవులు ముఖ్యం కానీ ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుండరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డుపల్లి శేఖర్, శ్రీశైలం, నాంపల్లి సతీష్, పానగంటి మహేష్, నరేష్, వెంకటయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మరోమారు ఆశీర్వదించి గెలిపించండి

- నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : తాను గెలిచిన ఐదేళ్లలోనే నల్లగొండను నలుదిక్కులా అభివృద్ధి చేశానని, మరోమారు తనను ఆశీర్వదించి గెలిపించాలని నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.1700 కోట్లు తీసుకువచ్చి నల్లగొండను అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలి, బొర్రా సుధాకర్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎంఐఎం నాయకులు రజీయోద్దీన్, అహ్మద్ కలీం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గద్దె దింపితేనే పేదల అభివృద్ధి

- మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




రోడ్ షోలో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : ప్రాజెక్టులు, పథకాల పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబాన్ని గద్దె దింపితేనే పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడులో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణిరవి, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, భాస్కర్, సాగర్ల లింగస్వామి, అన్వర్ పాల్గొన్నారు.

జ్యోతిరావ్ పూలేకు ఘన నివాళి



జిల్లా కోర్టులో నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



కనగల్ : నివాళులర్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నల్లగొడ టౌన్ : జ్యోతిరావ్ పూలే 133వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంఘం నాయకులు నల్లా సోమమల్లయ్యముదిరాజ్, కాసోజు విశ్వనాథం, కేశబోయిన శంకర్‌ముదిరాజ్, నకిరేకంటి కాశయ్యగౌడ్, పసుపులేటి సీతారాములు, చొల్లేటి రమేష్, తరుణోజు కృష్ణ, కుడదల ఎల్లంరాజు, కోటప్ప పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని జిల్లా కోర్టులో మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు

కనగల్ మండల కేంద్రంలో..

కనగల్ : మహాత్మా జ్యోతిరావ్ పూలే 133వ వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సామాజిక సేవకురాలు శివలీల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ రాజ్యం, భారతి, మమత, లక్ష్మీ, యాదమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.